www.aksharadarbar.com
మంగళవారం 03, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :181 | పేజీలు : 05 | వెల : 05

అన్ని జిల్లాల్లో హైడ్రా..

అదే తరహా వ్యవస్థను ఏర్పాటు చేసుకోండి..

- చెరువులు, నాలాల లెక్కతీయండి
- ఆక్రమణదారులను వదిలిపెట్టొద్దు..
- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఖమ్మం, మానుకోట జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన
- అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని బాధితులకు భరోసా..
- గంగారం తండాలో అశ్విని కుటుంబానికి పరామర్శ..
- మహబూబాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో సమీక్ష..

02

రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాల్లోనూ హైడ్రా తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని.. కబ్జాలు, ఆక్రమణలు చేసేవారు ఎంతటివారైనా వదిలేది లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. వరుసగా రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కతోపాటు ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలించారు. సోమవారం ఖమ్మం జిల్లాలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన సీఎం.. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఖమ్మం నుంచి రోడ్డుమార్గం ద్వారా మహబూబాబాద్ చేరుకున్న ఆయన సీతారాంతండాలో వరద బీభత్సాన్ని కళ్లారా చూశారు. కొట్టుకుపోయిన రహదారులను పరిశీలించారు. అనంతరం పురుషోత్తమయ్యగూడెం చేరుకున్న రేవంత్ బృందం.. అక్కడ నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. జరిగిన నష్టంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వరద బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లాలోని వరద నష్టంపై మహబూబాబాద్ కలెక్టరేట్‌లో అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించారు.

– అక్షరదర్బార్, మహబూబాబాద్

శభాష్ మానుకోట పోలీస్

- సిరోలు ఎస్ఐ నరేష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్యను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- భవిష్యత్‌లోనూ ఇదే పనితీరు కొనసాగించాలంటూ సూచన
- ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కు ప్రత్యేక ప్రశంస..

03

ఖమ్మంలో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ నేతల వాహనాలపై రాళ్ల దాడి
- మంచికంటి నగర్‌లో అడ్డగింత

02

ఘోర రోడ్డు ప్రమాదం

ఆర్టీసీ బస్సు,లారీ ఢీ.. | ముగ్గురు ప్రయాణికులు మృతి

జనగామ జిల్లాలో ఘటన
స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

03

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- తొమ్మిది మంది మావోయిస్టులు హతం
- భారీగా ఆయుధాలు స్వాధీనం

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

అన్ని జిల్లాల్లో హైడ్రా..

- అదే తరహా వ్యవస్థను ఏర్పాటు చేసుకోండి..
- చెరువులు, నాలాల లెక్కతీయండి
- ఆక్రమణదారులను వదిలిపెట్టొద్దు..
- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఖమ్మం, మానుకోట జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన
- అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని బాధితులకు భరోసా..
- గంగారం తండాలో అశ్విని కుటుంబానికి పరామర్శ..
- మహబూబాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో సమీక్ష..

అక్షరదర్బార్, మహబూబాబాద్ : రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాల్లోనూ హైడ్రా తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని.. కబ్జాలు, ఆక్రమణలు చేసేవారు ఎంతటివారైనా వదిలేదిలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. వరుసగా రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కతోపాటు ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలించారు. సోమవారం ఖమ్మం జిల్లాలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన సీఎం.. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఖమ్మం నుంచి రోడ్డుమార్గం ద్వారా మహబూబాబాద్ చేరుకున్న ఆయన సీతారాంతండాలో వరద బీభత్సాన్ని కళ్లారా చూశారు. కొట్టుకుపోయిన రహదారులను పరిశీలించారు. అనంతరం పురుషోత్తమయ్యగూడెం చేరుకున్న రేవంత్ బృందం.. అక్కడ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. జరిగిన నష్టంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వరద బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లాలోని వరద నష్టంపై మహబూబాబాద్ కలెక్టరేట్‌లో అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించారు.

30 వేల ఎకరాల్లో పంటనష్టం

ఎడతెరిపిలేని వర్షాలు, వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని రేవంత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మానుకోట జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు అంచనాలు అందాయని, ప్రతి ఎకరాకు పదివేల రూపాయల నష్ట పరిహారం అందిస్తామని రేవంత్ తెలిపారు. 680 మందికి పునరావాసం కల్పించామన్నారు. జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల పరిహారం అందిస్తామన్నారు. పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రీకూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ధ్వంసమైన రహదారులు, ఇండ్లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ మాదిరిగా హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్‌లో కూడా అమలు చేస్తామని రేవంత్ స్పష్టంచేశారు.

అశ్విని కుటుంబానికి సీఎం పరామర్శ

యువ సైంటిస్ట్ అశ్విని కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఖమ్మం జిల్లా పర్యటలో ఉన్న సీఎం.. సింగరేణి మండలం గంగారాం తండాకు వెళ్లి నునావత్ మోతీలాల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆకేరు వాగులో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన తండ్రీ మోతీలాల్ నాయక్, కుమార్తె అశ్విని చిత్రపటాల వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రీకూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.

ఫాంహౌస్ లో పన్నోడిలా కాదు..

చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. వరదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు ? అసలు ఉన్నాడా..? అని అని రేవంత్ రెడ్డి అన్నారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు.

పువ్వాడ పై చర్యలకు ఆదేశం..

మాజీ మంత్రి పువ్వాడ ఆక్రమణల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయని, చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మంత్రికి సూచన చేశానని రేవంత్ అన్నారు. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న కేటీఆర్.. తమ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా ? అని రేవంత్ ప్రశ్నించారు.

ఉద్యోగుల పెద్ద మనసు

- వరద బాధితుల కోసం ఒకరోజు వేతనం
- రూ. 130 కోట్ల విరాళం ప్రకటించిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు పెద్దమనసు చాటుకున్నారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు భారీ విరాళం ప్రకటించారు. అన్ని ప్రభుత్వ విభాగాల ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది తమ ఒకరోజు మూల వేతనం కలిపి రూ.130 కోట్ల విరాళం పకటించ◌ారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కాపాడేందుకు ఈ విరాళం చేయూతనందిస్తుందని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అభిప్రాయపడింది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇది అతిపెద్ద విపత్తుగా భావించిందని, సహాయక చర్యల్లో పాల్గొనడమే కాకుండా ఈ భారీ విరాళాన్ని ఉద్యోగులంతా ఇస్తున్నట్లు తెలిపింది. గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తరఫున విరాళం ప్రకటించినట్లు జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తెలిపారు.

ఖమ్మంలో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ నేతల వాహనాలపై రాళ్ల దాడి
- మంచికంటి నగర్‌లో బాధితులను పరామర్శిస్తుండగా అడ్డగింత

అక్షరదర్బార్, ఖమ్మం : ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. వరద బాధితులను పరామర్శించే◌ందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలను అంగంతకులు అడ్డుకున్నారు. బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుండగా అడ్డుకొని దాడి చేశారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు వాహనాలపై రాళ్లతో దాడి చేశారు. మంచికంటి నగర్‌లో బీఆర్ఎస్ నేతలు పర్యటిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై కాంగ్రెస్ దాడులు చేస్తోందని విమర్శించారు.

ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

- తొమ్మిది మంది మావోయిస్టులు హతం
- భారీగా ఆయుధాలు స్వాధీనం

అక్షరదర్బార్, వరంగల్ : ఛత్తీస్గఢ్లోని బస్తర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ – బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య మంగళవారం ఉదయం భీకర ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో అత్యాధునిక ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. మంగళవారం ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం 03.09.2024

వేగంగా రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు

- మరో 48 గంటల్లో పూర్తయ్యే అవకాశం
- రాత్రి, పగలు తేడాలేకుండా శ్రమిస్తున్న సిబ్బంది
- రూ.15 నుంచి రూ.20 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల అంచనా

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం–ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య ధ్వంసమైన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం కురిసిన భారీ వర్షానికి కేసముద్రం–ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసమైన సంగతి విధితమే. దీంతో హుటాహుటిన రంగంలోకి దిగిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. మూడు రోజులుగా కొనసాగుతున్న పనులు పూర్తి కాలేదని మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. రూ.15 నుంచి రూ.20 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. పనులను త్వరగా పూర్తి చేసి రైళ్ల రాకపోకలను కొనసాగిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్

అక్షర దర్బార్,మహాదేవపూర్: నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఘాటు వద్ద నది ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. ఘాటు వద్ద ఉన్న దుకాణదారులు, నది పరివాహక ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జాలర్లు భక్తులు నదిలో కి వెళ్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఉన్నారు.

గోదావరి నదిని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..

అక్షర దర్బార్, కాటారం : మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మంతెన అంకుమల్లు ఇటీవల అనారోగ్యం బారిన పడగా పెద్ద మొత్తంలో ఖర్చయ్యింది. ఈ క్రమంలో ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయించారు. దీంతో స్పందించిన శ్రీధర్ బాబు రూ.30 వేల చెక్కుని మంజూరు చేయించగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని కాంగ్రెస్ మండల కోశాధికారి నీలాల సమ్మయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గద్దల రమేష్, నాయకులు నీలాల రాజయ్య, నీలాల బాపు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ యూత్ నాయకులు

ముమ్మరంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నర్సంపేట, అక్షర దర్బార్ : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. మంగళవారం మండలంలోని లక్నేపల్లి గ్రామంలో తెలంగాణ యువజన అభ్యర్థి జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ఓరుగంటి మహిపాల్ ప్రచారం నిర్వహించారు. వరంగల్ జిల్లా యువజన అభ్యర్థి కురివి పరమేష్, నర్సంపేట నియోజకవర్గం అభ్యర్థి తుమ్మల పెల్లి సందీప్, నర్సంపేట మండల అధ్యక్ష అభ్యర్థి బొంత రంజిత్ ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, ఉపాధ్యక్షుడు గజ్జి రాజు, నియోజకవర్గం ఇంచార్జ్ సతీష్ రెడ్డి, లక్నేపల్లి గ్రామ అధ్యక్షులు ఐలోని అశోక్, యూత్ అధ్యక్షులు గుడిశాల సురేష్, ఎన్ఎస్ యూఐ జిల్లా కో ఆర్డినేటర్ అల్లి అనిల్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, లారీ ఢీ..

- ముగ్గురు ప్రయాణికులు మృతి
- జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

అక్షరదర్బార్, జనగామ : జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామ శివారులో మూలమలుపు వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. మృతులను తొర్రూరు మండలం టీక్యా తండాకు చెందిన హేమాని (65), అ తని భార్య బుజ్జమ్మ (60)తోపాటు పాలకుర్తి మండలానికి చెందిన హసీమా (58) గా గుర్తించారు. ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, డీసీపీ రాజమహేంద్రనాయక్ పరిశీలించారు.

మట్టి వినాయకులను పూజించాలి

బీజేపీ నేత ఎర్రం రామన్న

అక్షర దర్బార్, పరకాల : హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైన పండుగ వినాయకచవితి పండుగ. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి గణపతులనే పూచించాలని బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రామన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని పూజించడంతో సమానమని, మనకు జీవాన్ని, జీవితాన్ని, మనుగడని ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయక చవితి ద్వారా లభిస్తోందని అన్నారు.

గని మేనేజర్ కు వినతి పత్రం ఇస్తున్న సంఘం నాయకులు

సమస్యలను పరిష్కరించాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి ఏరియా కేటీకే ఒకటో గనిలో బీఎంఎస్ పిట్ కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి సుజేందర్ హాజరై సింగరేణిలో జరుగుతున్న వేజ్ బోర్డ్ సమస్యలను కార్మికులకు వివరించారు..అట్టి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణిలో జరుగుతున్న అవకతవకలను పునరుద్ధరించే దిశగా కార్మికులు ముందుండాలని అన్నారు. అనంతరం గని మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి ఓరం లక్ష్మణ్, బీఎంఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న సమ్మయ్య గౌడ్

ఆటో డ్రైవర్ కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బందిపడుతున్నారని స్థానికులు వివరించగా స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నర్సయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్, ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, గండి వీరేందర్, కొండేటి కళాధర్, పద్దతి ప్రశాంత్ గౌడ్, గాజుల ఆశిష్ తేజ, అమీర్, కీర్తి సమ్మయ్య, గుండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

శభాష్ మానుకోట పోలీస్

- సీరోలు ఎస్ఐ నరేష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్యను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- భవిష్యత్ లోనూ ఇదే పనితీరు కొనసాగించాలంటూ సూచన
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కు ప్రత్యేక ప్రశంస..

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు, వరదల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం అందించిన సేవలు ప్రశంసనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం సీఎం రేవంత్.. పోలీసు సేవలను ప్రశంసించారు. సీతరాంతండాలో సీరోలు ఎస్ఐ నరేష్ అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అంతేగాక రాళ్ళవాగులో డీసీఎంతో సహా కొట్టుకుపోయిన నలుగురిని కాపాడడంతోపాటు, అకస్మాత్తుగా రైళ్ళు ఆగిపోవడంతో అష్టకష్టాలు పడిన వేలాదిమందికి అన్నపానియాలు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ ను ప్రత్యేకంగా ప్రశంసించిన సీఎం, భవిష్యత్ లోనూ ఇదే పనితీరును జిల్లా పోలీస్ యంత్రాంగం కొనసాగించాలని సూచించారు.

కూలిపోయిన సైడ్ డ్రైనేజీ

నాసిరకం పనులతో
కూలిన డ్రైనేజీ

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- బయటికి వెళ్లని మురికి నీరు
- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

అక్షర దర్బార్,తొర్రూరు : పట్టణ కేంద్రంలోని 15 వార్డులో స్థానిక బొడ్రాయి సమీపంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో డ్రైనేజీ పనులను దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో కొంతకాలానికే కూలిపోయింది. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించకుండా నిర్మించడంతో కొద్దిరోజులకే కూలిపోయిందని, దీంతో మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీని, సీసీ రోడ్డును తక్షణమే నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

కరెంట్ షాక్ కొడుతుంది..
మా పిల్లలను పంపించండి

- విద్యార్థులను లోపలుంచి గేటుకు తాళం వేసిన వైనం
- సమస్యను దాచి పెట్టాలని చూస్తున్న ప్రిన్సిపాల్
- మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

అక్షర దర్బార్,తొర్రూరు: భారీగా కురుస్తున్న వర్షాలకు తొర్రూరు మైనార్టీ బాలికల వసతి గృహంలో కరెంట్ షాక్ కొట్టడం వల్ల విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రస్తుతం ఈ హాస్టల్ ఓ ప్రైవేట్ బిల్డింగ్ లో ఉంది. ఆ బిల్డింగ్ కి ప్లాస్టింగ్ లేకపోవడం వలన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోడలకు నిమ్ము రావడం వలన కరెంట్ షాక్ కొడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. హాస్టల్లో వసతులు కరువయ్యాయని, తాగడానికి మంచి నీళ్లు కూడా అందుబాటులో లేవని వారు ఆరోపించారు. గతంలో కూడా కరెంట్ షాక్ రావడం వలన విద్యార్థులను హాస్టల్ నుండి ఇంటికి పంపించారని వారు తెలిపారు. వర్షాల కారణంగా ఆదివారం కూడా సుమారు 100 మంది విద్యార్థులను ఇంటికి పంపించారని , కరెంట్ షాక్ విషయం బయటికి వస్తుందనే నెపంతో కొందరి విద్యార్థులను హాస్టల్లోనే ఉంచి గేట్లకు తాళాలు వేసి వారి తల్లిదండ్రులను సైతం కలువనీయకుండా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హాస్టల్లోని పలు సమస్యలను కప్పిపుచ్చుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లలకి ఏమైనా జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ వనజను వివరణ కోరగా.. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేవంటూ.. కరెంట్ షాక్ కొట్టడం లేదంటూ.. విద్యార్థుల తల్లిదండ్రులే వచ్చి ఇక్కడ గొడవ చేస్తున్నారని సమాధానమిచ్చారు.

తల్లిదండ్రులను లోపలికి రానియ్యకుండా గేట్ వేస్తున్న పాఠశాల సిబ్బంది

బైక్ ను ఢీకొట్టిన లారీ..
ఇద్దరికి తీవ్ర గాయాలు

అక్షర దర్బార్, మల్హర్ : కాటారం నుంచి భూపాలపల్లికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులను కమలపూర్ ఎక్స్ రోడ్డు వద్ద వెనుకవైపు నుంచి గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో తాడిచెర్ల గ్రామానికి చెందిన రామిడి సాయి, కామ మహేష్ తీవ్రంగా గాయపడ్డారు. యువకులు జిల్లా కేంద్రంలో పని నిమిత్తం బైక్ పై వెళుతుంటే అధిక వేగంతో లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా స్థానికులు అంబులెన్స్ సాయంతో ఆసుపత్రికి తరలించారు.

వల్లెంకుంట కార్యదర్శి నరేష్ కు ఘన వీడ్కోలు

అక్షర దర్బార్ మల్హర్ : వల్లెంకుంట జీపీ కార్యదర్శి కర్ణకంటి నరేష్ కు ఘన వీడ్కోలు పలికారు. ఐదేళ్లుగా గ్రామంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలి కార్మిక సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, ఇతర కుల సంఘాలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు
తాడిచెర్ల విద్యార్థి ఎంపిక

అక్షర దర్బార్ మల్హర్ : రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు తాడిచర్ల గ్రామానికి చెందిన విద్యార్థి తిర్రి గ్రీష్మంత్ ఎంపికయ్యాడు. గ్రీష్మంత్ రేగొండ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. కాగా ఈనెల 1న హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలో పాల్గొని విజయం సాధించాడు. దీంతో ఈనెల 13న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో గ్రీష్మంత్ పాల్గొననున్నట్లుగా తల్లిదండ్రులు తెలిపారు. పలువురు అభినందించారు.

వ్యాధుల కాలం జర భద్రం..

- విజృంభిస్తున్న విషజ్వరాలు
- మంచం పడుతున్న పల్లెలు
- కిక్కిరిస్తున్న ఆస్పత్రులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- చిన్నపాటి జాగ్రత్తలతో రోగాలకు దూరం

అక్షర దర్బార్,రేగొండ :

వర్షా కాలంలో వర్షా లు కురుస్తుండటం సహజమే. కానీ అకాల వర్షా లు.. విపరీతమైన ఎండలు ఇటీవల కాలంలో అనారోగ్య వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షా లతో జన జీవనం అతలాకుతలమైంది. ఈ క్రమంలో ప్రతిఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని రేగొండ వైద్యాధికారి హిమ బిందు అన్నారు.వాతావరణంలో వచ్చిన మార్పులతో ఈ కాలంలో రోగ నిరోధక శక్తి బలహీనపడుతుంది. ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోడం చాలా ఉత్తమమని అన్నారు.ఒక వేళ వస్తే వాటి నుంచి ఉపశమనం పొందే మార్గాలుచిట్కాలను కూడా తెలుసుకోవటం మంచిది. వర్షా లు కురిసే సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు జలుబు లాంటివి సాధారణంగానే వస్తుంటాయి. వీటితోపాటుగా విష జ్వరాలు, ఫ్లూ, కడుపు నొప్పి సమస్యలు వంటి ఇన్ఫెక్షన్లు కూడా వస్తుంటాయి. ఈ కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ అనేది అత్యంత సాధారణ లక్షణం జ్వరం. సాధారణంగా శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే దానికి సంకేతం.ఈ వర్షా కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో సహాయపడే కొన్ని అంశాలను రేగొండ వైద్యాధికారి హిమబిందు ద్వారా తెలుసుకుందాం.

హిమబిందు, రేగొండ వైద్యాధికారి

పరిశుభ్రత కీలకం

సరైన పరిశుభ్రత పాటించటం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించొచ్చు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. తద్వారా బ్యాక్టీరియా వ్యాప్తిచెందకుండా ఉంటుంది. తినే ఆహారమే వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్లను కలిగిస్తుంది. అందువల్ల వేడిగా ఉండే మంచి ఆహారాన్నే తీసుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి. అపరిశుభ్ర వాతావరణంలో చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తిని చేస్తుంటాయి.అందువల్ల పండ్లు, కూరగాయలు తాజావి తినటం ఎంతో మేలు.

హైడ్రేడ్ గా ఉండాలి :

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. అవసరమైనంత నీరు తప్పనిసరిగా తాగాలి. ఇది ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది.వ్యాధులు రాకుండా చేస్తుంది. బరువు తగ్గడానికి సహాయం చేయడంతోపాటుగా హైడ్రేటెట్‌గా ఉండటం జెర్మ్స్, ఇన్ఫెక్షన్లతో పోరాడటంతో సహాయపడుతుంది.

మంచి నిద్రపోవాలి

ఆరోగ్యకరమైన రోగ నిరోధకశక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవటం వల్ల నిద్రలేమికి దారితీయొచ్చు. తద్వారా అలసటతోపాటు మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

కలుషిత ఆహార పదార్థాలకు దూరం

హైడ్రేటెట్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవటం కూడా అంతే ముఖ్యం.వంట చేయటానికి ముందు కూరగాయలు బాగా కడగాలి. పండ్లను తినేముందు శుభ్రంగా కడగాలి. స్ట్రీట్‌ఫుడ్ సాధ్యమైనంత వరకూ తినకుండా ఉండటం మేలు. జలుబు, జ్వరంతో పాటుగా అనారోగ్యంతో ఉన్నప్పుడు తాగునీరు, తినే ఆహారాన్ని పంచుకోవటం చేయరాదు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.

వివిధ జ్వరాలు-వాటి లక్షణాలు

రక రకాల జ్వరాలకు దోమలే కారణం.అందువల్ల దోమల నివారణకు కూడా చర్యలు తీసుకోవాలి.మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వర్షాలవల్ల పరిసరాల్లోని దోమల సంఖ్య బాగా పెరుగుతుంది. వీటివల్ల డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దోమలు కుట్టకుండా నిండుగా దుస్తులు ధరించాలి. దోమలు రాకుండా ఆపే పిపెల్లెంట్స్ కూడా వాడొచ్చు.

డెంగ్యూ : ఇది ఏడెస్ దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతుంది.ఈ దోమలు ఎక్కువగా నిల్వ ఉండే నీటిలో పెరుగుతాయి.వర్షపు నీటి గుంటలు, పాతటైర్లు, కుండీలు లాంటి వాటిలో ఈ దోమలు నివాసం ఉంటాయి.పగటి పూట ఇవి ఎక్కువగా కుడతాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి (ముఖ్యంగా తల ముందు భాగంలో), ఒళ్లునొప్పులు, వాంతులు లాంటివి డెంగ్యూ ప్రధాన లక్షణాలు, చర్మమంతా ఎరువు రంగులోకి మారే అవకాశం ఉంది. జ్వరం ఉధృతంగా రావడం, కళ్లు కదిలించలేని స్థితి, కండరాలు, కీళ్లనొప్పులు ఉంటాయి.శరీరంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి.వాంతి వచ్చినట్లు అవుతుంది. నోరు ఎండిపోయి దాహం ఎక్కువ అవుతుంది.

మలేరియా : చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. తలనొప్పి ఉంటుంది. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది.ఎక్కువగా చెమటలు పడుతుంటాయి.

మెదడువాపు : ఆకస్మికంగా జ్వరం వస్తుంది. విపరీతమైన తలనొప్పివస్తుంది.వాంతులు అవుతాయి. అపస్మారక స్థితిలోకి చేరుకోవటం,మూర్ఛ లక్షణాలు కన్పిస్తాయి.

చికున్‌గున్యా : ఆకస్మికంగా జ్వరం రావటం,తల నొప్పి, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి.

స్క్రబ్ టైఫస్: విపరీతమైన జ్వరం, విపరీతమైన నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవటం జరుగుతుంది. పైన పేర్కొన్న జ్వరాలకు సంబంధించి వైద్యులు సూచిం చిన మందులను వాడితే రెండో మూడు రోజుల్లో తగ్గిపోతాయి. డెంగ్యూ, స్క్రబ్‌టైఫస్ రోగాలు తగ్గటానికి కొంచెం సమయం పడుతుంది.

శ్వాసకోశ వ్యాధులు : వర్షాలు–వరదల సమయంలో జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు నుంచి ఆయాసం వంటి సమస్యలు వస్తాయి.వీటి నివారణ, అరికట్టడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

ఇవి పాటించండి

చలిలో ఎక్కువసేపు ఉండరాదు. పిల్లల చెవులను కప్పేలా దుస్తులు వేయాలి.

జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి లక్షణాలున్న వారు తప్పకుండా మాస్కు ధరించాలి. చేతులను సబ్బుతో కడగటం లేదా శాని టైజర్ వాడటం మంచిది. శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది లేదా ఆయాసం ఉంటే ఇన్‌హేలర్ వాడాలి.

నివారణలో ఇలాంటి చర్యలు ఎంతోమేలు

ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను లేకుండా చేసుకోవాలి.నిల్వవున్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ చల్లాలి. పాతటైర్లు, డ్రమ్ములు, రోళ్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు లేకుండా చూసుకోవాలి. సాయంత్రం చీకటి పడే ముందు తలుపులు, కిటికీలు మూసేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా నివారించవచ్చు. నిద్రించేటప్పుడు దోమ తెరలు వాడాలి. జ్వరం వచ్చిన తర్వాత ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..

క్లోరినేషన్ చేసి, కాచి వడబోసి చల్లార్చిన నీటినే తాగాలి.

కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గంజి, పళ్లరసాలు తాగాలి.

ఓఆర్ఎస్ ద్రావణాన్ని గంట గంటకు తీసుకోవాలి.

పరామర్శిస్తున్న శ్రీనుబాబు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీను బాబు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ మాజీ సర్పంచ్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి మంగళవారం అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో మృతి గా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

గణేష్ మండళ్లు పేర్లు నమోదు చేసుకోవాలి

ఎస్సై పవన్ కుమార్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక విగ్రహ మంటపాలను ఏర్పాటు చేసుకునే కమిటీలు స్థానిక పోలీస్ స్టేషన్లో పేర్లు నమోదు చేసుకోవాలని మహాదేవపూర్ ఎస్సె పవన్ కుమార్ తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే స్థలము,విగ్రహాల ఎత్తు, నిమజ్జనం చేసే స్థలము, వాటిని ఏర్పాటు చేసే కమిటీల పేర్లను నమోదు చేసుకోవాలని అలాగే మండపాల వద్ద డీజే లకు పర్మిషన్ లేదని ఒకవేళ మైకులు పెట్టినచో పర్మిషన్ తీసుకోవాలని వర్షాలు పడుతున్న నేపథ్యంలో కరెంటు సప్లై వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండపాల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

రుణమాఫీ కానీ వారికి వెంటనే చేయాలి

బీఎస్ డీపీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఖాజా

అక్షర దర్బార్,భూపాలపల్లి: భూపాలపల్లి మండలం, గొల్ల బుద్ధారం గ్రామంలోని రైతులకు రుణమాఫీ సరిగ్గా కాలేదని ఆందోళనకు దిగారు.. వారికి మద్దతుగా బీఎస్ డీపీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఖాజా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులందరికీ రుణమాఫీ కాలేదని.. రుణమాఫీ కానీ వారికి దొంగ ముచ్చట్లు చెప్తూ ప్రభుత్వం బ్యాంకుల చుట్టూ,అధికారుల చుట్టూ తిప్పుకోవడమే జరుగుతుంది తప్ప న్యాయం జరగడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు.

మాట్లాడుతున్న మహ్మద్ ఖాజా